రాజన్న సన్నిధిలో నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

వేములవాడ టౌన్, ఆగస్టు 5: వేములవాడ రాజన్నను సోమవారం నిర్మల్ ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనచే అర్చకులు ప్రత్యేక పూజలు చేయించారు. నాగిరెడ్డిమండపంలో ఆశీర్వచనం చేసి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

కార్పెట్ల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 5: దుమాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మానుక కుమార్ యాదవ్ తన కూతురు యశశ్రీ జన్మదినం సందర్భంగా సోమవారం కార్పెట్లను పంపిణీ చేశారు. ఇక్కడ హెచ్ఎం వీ. వెంకటేశ్వర్‌రావు, టీచర్ రామచంద్రం, తదితరులు ఉన్నారు.

ఎస్సీవర్గీకరణ పై హర్షం

వేములవాడ రూరల్, ఆగస్టు 5: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ మారుపాకలో సోమవారం ఎమ్మార్పీఎస్ నేతలు సంబురాలు జరుపుకున్నారు. మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దొబ్బల శ్రీనివాస్, చెరుకు తిరుపతి, మోహన్, మల్లేశం, బాలయ్య, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, బాణయ్య, దేవానంద్ పాల్గొన్నారు.

బ్రేక్ దర్శనం కౌంటర్ పరిశీలన

వేములవాడ టౌన్, ఆగస్టు 5: శ్రావణం సందర్భంగా రాజన్న ఆలయంలో సోమవారం ఏర్పాటు చేసిన బ్రేక్ దర్శనం కౌంటర్‌ను ఆర్డీవో రాజేశ్వర్ పరిశీలించారు. ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీరాములును బ్రేక్ దర్శనం వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా, నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్, లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ జంపెల్లి మల్లేశం, S/o సూరయ్య, చంద్రంపేట, సిరిసిల్ల పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుమన్నారు. ఇట్టి విషయంలో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం. 363 చ.గ. మరియు దీని యొక్క సర్వేనెం: 1449/A, చంద్రంపేట/జ్యోతినగర్, సిరిసిల్ల పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఏలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ వ్యాజములు ఉన్నచో ఈప్రకటన వెలువడిన (7) దినములలోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 05-08-2024 స్థలము:సిరిసిల్ల

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

WANTED

★ప్రముఖ కార్పొరేట్ కాలేజ్ నందు పని చేయుటకు మార్కెటింగ్ అనుభవంగల యువతీ యువకులు కావలెను. జీతం: 35K+TA, అర్హత: గ్రాడ్యుయేషన్, ఏరియా: కరీంనగర్ మరియు పరిసర ప్రాంతాలవారు సంప్ర: 7731069689.
NT-332611

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సమగ్రాభివృద్ధికే స్వచ్ఛదనం-పచ్చదనం

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ
- ముస్తాబాద్‌లో కార్యక్రమం ప్రారంభం
- విద్యార్థులు, మహిళలతో కలిసి అవగాహన ర్యాలీ

ముస్తాబాద్‌లో స్వచ్ఛదనం-పచ్చదనంపై ర్యాలీలో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ

ముస్తాబాద్, ఆగస్టు 5: పల్లెలు, పట్టణాల సమగ్రాభివృద్ధికే ప్రభుత్వం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ పేర్కొన్నారు. సోమవారం ముస్తాబాద్‌లో కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ పంచాయతీ నుంచి బస్టాండ్ వరకు విద్యార్థులు, మహిళలు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి స్వచ్ఛ ర్యాలీ తీశారు. అనంతరం పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. వారంలో రెండురోజులు డ్రైడేగా పాటించి ఇంట్లోని పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నర్సరీల్లో విరివిగా మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఖాళీ స్థలాలు, కరెంట్ వైర్లు లేని ప్రాంతాల్లో నాటాలన్నారు. ముస్తాబాద్ తహసీల్ ఆఫీసు, ఎస్సీ కాలనీలోని డంప్‌యార్డ్ తరలింపునకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ వాటర్ మానేరులో కలువకుండా కమ్యూనిటీ సోప్ పిట్ నిర్మించాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని గుర్తించి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి పల్లెలను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకే సర్కారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. కాగా, స్థానికుల విన్నపం మేరకు మానేరులో డ్రైనేజీ నీరు కలిసే ప్రాంతాన్ని పరిశీలించారు. అలాగే రైతు వేదికవద్ద తహసీల్ ఆఫీసు కోసం స్థల పరిశీలన చేశారు. ముస్తాబాద్ జడ్పీ స్కూల్ ఆవరణలో మొక్క నాటారు. బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల. కస్తూర్బా పాఠశాలను సందర్శించారు. స్కూల్ ఆవరణలో నీరు నిలువకుండా కచ్చా కలువ నిర్మించాలని ఆదేశించారు. డైనింగ్ హాల్‌లో వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఇందులో డీఈవో రమేశ్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి లత, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, తహసీలార్ సురేశ్, ఎంపీడీవో రాజేందర్ ఉన్నారు.

వాడవాడలా 'స్వచ్ఛదనం-పచ్చదనం'

- ఊరూరా అవగాహన ర్యాలీలు
- పాల్గొన్న అధికారులు, నాయకులు

చందుర్తి: స్వచ్ఛదనం-పచ్చదనంపై నిర్వహించిన ర్యాలీలో పంచాయతీ, వైద్య సిబ్బంది

కోనరావుపేట/ చందుర్తి(రుద్రంగి)/ ఎల్లారెడ్డిపేట/ బోయినపల్లి ఆగస్టు 5: జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం జోరుగా నిర్వహించారు. అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు మహిళలు, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీలు తీశారు. పలుచోట్ల మొక్కలు నాటారు. పారిశుధ్య పనులు చేపట్టారు. కోనరావుపేట మండలం నిజామామాబాద్‌లో మండల ప్రత్యేకాధికారి, ఆర్డీవో రాజేశ్వర్ ఆధ్వర్యంలో వీధులను శుభ్రం చేశారు. ఇక్కడ తహసీల్దార్ విజయప్రకాష్‌రావు, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఏవో వెంకట్రావమ్మ ఉన్నారు. రుద్రంగిలో ఎంపీవో సుధాకర్ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. గ్రామ సభ నిర్వహించి సమస్యలపై చర్చించారు. మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, డీసీసీ కార్యదర్శి చేలుకల తిరుపతి, నాయకులు సామా మోహన్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు. బోయినపల్లిలో విద్యార్థులతో ర్యాలీ తీశారు. బస్టాండ్ వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఇక్కడ ఇన్‌చార్జి సీఈవో గీత, ఎంపీడీవో భీమ జయశీల, ఏపీవో సబిత, ఉపాధ్యాయులు ఉన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ర్యాలీలు తీశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవాపథకం వలంటీర్ల ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. పీవో వాసరవేణి పర్శరాములు, అధ్యాపకులు చంద్రమౌళి, భూమక్క, కవిత, విష్ణు ప్రసాద్, ఆర్. గీత, సాగర్, గౌతమి, ప్రవళిక, బోధనేతర సిబ్బంది విమల్‌కుమార్, తాజొద్దీన్, షాహిన్ సుల్తాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 5: తంగళ్లపల్లి మండలంలోని 30 గ్రామాల్లో సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రత్యేకాధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో విద్యార్థులు అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

ఎల్లారెడ్డిపేట: శ్రమదానంలో విద్యార్థులు

ప్రథమ పౌరురాలికే సమాచారం ఇవ్వరా?

- ఆలయ అధికారులపై బల్దియా చైర్‌పర్సన్ మాధవి ఆగ్రహం
- ఆఫీసు ఎదుట నిరసన

ఆలయ ఈవో ఆఫీసు ఎదుట బైఠాయించిన మాధవి

వేములవాడ, ఆగస్టు 5: వేములవాడ పట్టణ పరిధిలోని రాజన్న ఆలయంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలకు పట్టణ ప్రథమ పౌరురాలికే సమాచారం ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని బల్దియా చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆలయంలో బ్రేక్ దర్శనాన్ని ప్రారంభిస్తుండగా మున్సిపల్ పాలకవర్గానికి సమాచారం ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ ఈవో ఆఫీసు ఎదుట బైఠాయించారు. ఆమె మాట్లాడుతూ ఆలయంలో పట్టణ ప్రథమ పౌరురాలుకు కూడా కనీస గౌరవం ఇవ్వకపోవడం దురదృష్టకరమమన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఆలయాలు వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయని మండిపడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించకపోవడం ప్రజాస్వామ్యవిరుద్ధమని, ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సుమారు గంటసేపు నిరసన తెలుపగా ఈవో వినోద్‌రెడ్డి చేరుకొని సమాచార లోపంతో జరిగిందని పాలకవర్గానికి క్షమాపణ చెప్పారు. ఆతర్వాత మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు ధర్నా విరమించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి రామచందర్, గోలి మహేశ్, నేతలు క్రాంతికుమార్, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, రామతీర్థపురాజు, కొండ కనుకయ్య, నీలం శేఖర్, కుమ్మరి శ్రీనివాస్, హరీశ్, వాసాల శ్రీనివాస్, పైడి శ్రీనివాస్, అంజద్ పాషా, ప్రేమ్‌చారి పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

కలెక్టరేట్, ఆగస్టు 5: ఆర్టీసీ డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. సోమవారం 'జీరో' యాక్సిడెంట్స్‌పై సిరిసిల్ల ఆర్టీసీ డిపోలో డీఎం ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో డీఎస్పీ డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. సైన్ బోర్డ్, టీ-జంక్షన్లు, కార్నర్ రోడ్స్, స్పీడ్ బ్రేకర్స్, ముందుచూపుతో బస్సును నడపడంలో మెలకువలు చెప్పారు. సూపరింటెండెంట్ నక్క శ్రీనివాస్, హెడ్ గార్డ్ రవీందర్‌రెడ్డి, రాజమౌళి, రామకృష్ణ, సేఫ్టీ వార్డెన్ రారంరెడ్డి నాయక్, సదానందం, మల్లేశ్ ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

కలెక్టరేట్, ఆగస్టు 5: సీజనల్ వ్యాధుల వ్యాప్తి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని డీంహెచ్‌వో కార్యాలయంలో ఆయన వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ జ్వరం, మలేరియా జ్వరాల గురించి జిల్లాలోని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లోని పాథాలజీ ల్యాబ్ టెక్నిషీయన్స్, మలేరియా ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వసంతరావు మాట్లాడుతూ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డీడీ ఎంహెచ్‌వో డాక్టర్ రాజగోపాల్ వ్యాధుల నివారణకు పలు సూచనలు చేశారు. ఇందులో ఎంపీహెచ్‌వో లింగం, డెమో రాజకుమార్, బాలయ్య తదితరులు ఉన్నారు.

స్వచ్ఛదనం ఫ్లెక్సీలో ఎంపీ, ఎమ్మెల్యే ఫొటోలేవి?

- సిరిసిల్లలో ప్రోటోకాల్ వివాదం
- కార్యక్రమాన్ని బహిష్కరించిన చైర్‌పర్సన్ కళ

సమావేశం నుంచి వెళ్లిపోతున్న చైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 5: ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రోటోకాల్ వివాదం తలెత్తింది. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 3వ వార్డులో సోమవారం మున్సిపల్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ హాజరయ్యారు. అయితే, ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్, ఎంపీ బండి సంజయ్, ప్రజాప్రతినిధుల ఫొటోలు ఏర్పాటు చేయకపోవడంతో సంబంధిత అధికారులపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వహయాంలో నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో ప్రొటోకాల్ పాటించామన్నారు. ప్రజాప్రతినిధులందరి ఫొటోలతో కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కాంగ్రెస్ సర్కారు చేపట్టిన కార్యక్రమంలో ప్రొటోకాల్ కు కనీస ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. మరోసారి నిర్వహించుకుంటామని ప్రకటించారు.

ప్రజావాణి అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

కలెక్టరేట్, ఆగస్టు 5: ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి హాజరై దరఖాస్తులు స్వీకరించారు. కాగా ప్రజావాణికి మొత్తం 112 అర్జీలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రెవెన్యూ శాఖకు 69, సిరిసిల్ల మున్సిపల్ కు 16, ఉపాధి కల్పన శాఖకు 8, డీపీఓ కార్యాలయానికి 4, డీసీసీడీఓ కు 3, డీఎంహెచ్‌వో కు 2, కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి ఎంపీడీవో లకు, వేములవాడ మున్సిపల్ , అటవీశాఖ, వ్యవసాయ శాఖ, ఎల్డీఎం, ఎస్టీసీ, డీబీసీడీఓ, వైద్య శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు.

పూలు తీశారు..శుద్ధి చేశారు..

రథంపై పూల దండలు తొలగించిన సభ్యులు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 5: ఎల్లారెడ్డిపేట వేణుగోపాల స్వామి రథశాల నిర్వహణలో నిర్లక్ష్యంపై 'నమస్తే తెలంగాణలో 'రథశాలపై పట్టింపేది' పేరిట కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఆలయ కమిటీ అధ్యక్షుడు గడ్డం జితేందర్, కమిటీ సభ్యులతో కలిసి రథశాలను శుభ్రం చేయించారు.

వేములవాడలో రోడ్లను శుభ్రం చేస్తున్న విప్ ఆది శ్రీనివాస్, బల్దియా చైర్‌పర్సన్ మాధవి

పర్యావరణాన్ని కాపాడుకుందాం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ/ వేములవాడ రూరల్ ఆగస్టు 5: స్వచ్ఛదనం పచ్చదనంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడదామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం సిరారె కళామందిర్‌లో కార్యక్రమాన్ని ప్రారంభించి తెలంగాణచౌక్ నుంచి బద్దిపోచమ్మ వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం వేములవాడ రూరల్ మండలం మల్లారంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. పల్లె దవాఖానకు భూమిపూజ చేశారు. ఆయాచోట్ల విప్ మాట్లాడారు. వేములవాడ అభివృద్ధిలో పార్టీలకతీతంగా కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేశ్, సెస్ డైరెక్టర్ ఉమ, సీడీఎంఏ డిప్యూటీ డైరెక్టర్ సాయినాథ్, కమిషనర్ అన్వేశ్, డీఈ తిరుపతి, ఏఈలు నరసింహస్వామి, నర్మద, వేములవాడ రూరల్ మండల తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో శ్రీనివాస్ ఉన్నారు.

బాధితులు నేరుగా ఫిర్యాదు చేయాలి

తెలంగాణ చౌక్, ఆగస్టు 5: బాధితులు నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. సోమవారం గ్రీవెన్స్ డేలో భాగంగా బాధితుల నుంచి 14 అర్జీలు స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. చట్టపరిధిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారమయ్యాయో ఎప్పటికప్పుడూ సమీక్షించుకుంటూ ప్రజలకు సమర్థవంతంగా సేవలందించాలన్నారు. భూ సమస్యలపై చట్టప్రకారం వ్యవహరించాలని పోలీసులకు సూచించారు.

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ

పంటలకు నీరందించి రైతులకు అండగా ఉంటాం

- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి
- అన్నపూర్ణ ప్రాజెక్ట్ నుంచి నీటి విడుదల

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, అగస్టు 5 : పంటలకు సాగునీరందించి రైతాంగానికి అండగా ఉంటామని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని అన్నపూర్ణ ప్రాజెక్టు వద్ద పూజలు చేసి నీటిని విడుదల చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఏ సమస్య ఉన్నా క్యాంపు కార్యాలయంలో సంప్రదించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు గాను 169 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను, దాదాపు రూ : 8 లక్షల విలువ గల చెక్కులను అందజేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, డీటీ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భూంపెల్లి రాఘవ రెడ్డి, అంతగిరి వినయ్, వెంకటి ఉన్నారు.

హాస్టళ్లలోని సమస్యలపై సర్కారు నిర్లక్ష్యం

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 5: వసతి గృహాల్లోని సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతున్నదని బీఆర్ఎస్వీ రాష్ట్ర నేత కంచర్ల రవిగౌడ్ విమర్శించారు. సోమవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. ఏకలవ్య గురుకుల స్కూళ్ల వసతి గృహాల్లో నాణ్యమైన ఆహారం ఇవ్వడం లేదని ఆరోపించారు. మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఇందులో మట్టె శ్రీనివాస్, కోడం వెంకటేశ్, కోడి రోహిత్, సాయి, కోలాపురం అరవింద్, బైరగోని హర్షిత్, అభిషేక్, నవీన్, తిరుపతి ఉన్నారు.

మాట్లాడుతున్న రవిగౌడ్, నాయకులు

రోడ్డుపై వాహనం నిలిపితే ఫైన్ పక్కా

వేములవాడ, ఆగస్టు 5: రాజన్న సన్నిధికి శ్రావణ మాసం సందర్భంగా భక్తుల తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉన్నందున పోలీసులు ట్రాఫిక్ నిబంధనలు కఠినతరం చేశారు. సోమవారం నుంచి ప్రధాన రహదారిలో డబ్బా రాజయ్య పాన్ షాప్ నుంచి రాజన్న టెంపుల్ మీదుగా భీమేశ్వర ఆలయ రహదారి వరకు ఆటోలు, కార్లు అనుమతించబోమని ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. రోడ్లపై వాహనాలు నిలిపితే లాక్ చేసి ఫైన్ కూడా వేస్తామని తేల్చి చెప్పారు. రాజన్న సన్నిధికి వచ్చే భక్తులు, ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు.

మహిళల రక్షణే షీటీంల ప్రథమ కర్తవ్యం

వేములవాడ, ఆగస్టు 5: మహిళల రక్షణే షీటీంల ప్రథమ కర్తవ్యమని షీ టీం ఏఎస్ఐ పమీల అన్నారు. సోమవారం వేములవాడ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు షీ టీంల విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అత్యవసర సమయాల్లో 8712656425 ఫోన్ నంబర్ కు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇందులో ప్రిన్సిపాల్ శరత్ కుమార్ శర్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అంజయ్య, శేఖర్, భరత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సంతోష్, మహేందర్, దేవయ్య, రవీందర్, అశోక్, గోపి, మంగమ్మ, లత, స్వప్న, అరుణ తదితరులు ఉన్నారు.

రాజన్న ఆలయంలో శ్రావణ సందడి

క్యూలైన్లో భక్తులు

వేములవాడ టౌన్, ఆగస్ట్ 5: శ్రావణ మాసం తొలి సోమవారం వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి ఆలయం భక్తులతో రద్దీగా కనిపించింది. వేకువజాము నుంచే భక్తులు పవిత్ర ధర్మగుండంలో స్నానాలు చేసి క్యూలైన్ల గుండా వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. రాజన్నకు ప్రీతిమొక్కైన కోడెమొక్కు చెల్లించుకున్నారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకుని, ఎత్తు బెల్లాన్ని జోకించి భక్తులకు పంచిపెట్టారు. రాజన్నను 20 వేలకుపైగా భక్తులు దర్శించుకున్నారని, రూ. 18 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

యజమానులు, ఆసాములతో ప్రభుత్వ విప్ సమావేశం

కలెక్టరేట్, ఆగస్టు 5: ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం రాత్రి కలెక్టరేట్‌లో సెస్ అధికారులు, చేనేత, జౌళి శాఖ అధికారులు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూతో కలిసి పవర్ లూం యజమానులు, ఆసాములతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సిరిసిల్ల నేతకార్మికులకు ప్రభుత్వం నుంచి కూడా ఆర్డర్లు ఇచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. నూతన వస్త్రోత్పత్తులపై దృష్టి పెట్టాలని కోరారు. సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సెస్ ఎండీ రవీందర్‌రెడ్డి, చేనేత, జౌళి శాఖ ఏడీ సాగర్ పాల్గొన్నారు.

చిరుత దాడిలో గేదె మృతి

గంభీరావుపేట, ఆగస్టు 6: మండలంలోని దమ్మన్నపేటలో ఆదివారం రాత్రి ఈరవేని నారాయణకు చెందిన పాడి గేదెపై చిరుత దాడి చేసి హతమార్చింది. మూడు రోజుల వ్యవధిలో పెద్దమ్మ అటవీ ప్రాంతంలో మూడు పశువులపై చిరుత దాడి చేయడంతో ఆయా గ్రామాల ప్రజలు, రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

పుస్తెమట్టెలు పంపిణీ

వేములవాడ, ఆగస్టు 5: వేములవాడలోని భగవంతరావు నగర్‌కు చెందిన అంజయ్య కూతురు వివాహానికి మనచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తెమట్టెలు చీర సోమవారం అందజేశారు. మంచాల కైలాసం కుటుంబీకులు పుస్తెమట్టెలు, మోటూరి మధు పెళ్లికూతురుకు పట్టు చీర, బియ్యం అందజేశారు.

ఒకరి ఆత్మహత్య

తెలంగాణచౌక్, ఆగస్టు 5: వ్యాపారంలో నష్టాలు రావడంతో జీవితంపై విరక్తి చెంది పట్టణానికి చెందిన కొండ లక్ష్మీరాజం (39) ఆత్మహత్య చేసుకున్నాడు. తంగళ్లపల్లిక